



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 27 జులై 2025 పేజీలు 8


## బిసిల పట్ల రేవంత్ సర్కార్ డ్రామాలు

- కుల గణన బూటకం
- బిసి బిల్లు ప్రవేశ పెట్టిందే బిజెపి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచంద్రర్ రావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల కపట ప్రేమ కనబరుస్తు డ్రామాలడుతుంది. బిసి కుల గణన అనేది బూటకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచంద్రర్ రావు అన్నారు. బిసిల అభ్యున్నతికి కట్టుబడింది బిజెపి అని బిసి బిల్లు ప్రవేశపెట్టిన ఘనత కూడా మన పార్టీయే అని ఆయన పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల విస్తృత సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ క్యాబినెట్లో 27 మంది బీసీమంత్రులు ఉన్నారు. రేవంత్ క్యాబినెట్లో కేవలం ఇద్దరు బీసీమంత్రులు కు మాత్రమే అవకాశం కల్పించారు. రాష్ట్రంలో బీసీ హాస్టల్ లో పిల్లలు చనిపోతున్న పట్టించుకోవడం లేదు. పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోకుండా అవార్డుల కోసం సీఎం ఢిల్లీకి వెళ్తున్నారు అని మండిపడ్డారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలుగా అభ్యర్థులను సిద్ధం చేయాలని పార్టీ నాయకులను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమీష్టిగా పనిచేసి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహం రచించాలని సూచించారు. మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ జైశ్రీరామ్ అంటూనే గత పార్లమెంటు ఎన్నికల్లో నా ఓటమి కోసం పార్టీలోని కొందరు పనిచేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన ఆధారాలన్నీ పార్టీ అధిష్టానానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యురాలు జి.పద్మజా రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి



కుమార్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, నాయకులు ఎగ్గిని నర్సింలు, డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, నాగిలి గారి రమేష్ కుమార్, రాజేష్ ,కొండా ప్రశాంత్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, పాండురంగారెడ్డి, రాపోతుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రథసారథి కళ్ళెదుటే వర్గపోరు. తోపులాట, కార్యకర్తల గలాట

### - డికె అరుణ వర్సెస్ శాంతి కుమార్ మద్దతు దారుల ఘర్షణ

క్రమ శిక్షణ కలిగిన పార్టీయైన బిజెపిలో కూడా క్రమశిక్షణ తప్పినట్లు అయింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు కళ్ళెదుటే వర్గపోరు బయటబడింది. శనివారం అన్నపూర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి డికె అరుణ, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కూమార్ మద్దతు దారులు ఘర్షణకు దిగారు. వేదిక మీద అతిథులను ఆహ్వానిస్తున్న క్రమంలో బండారి శాంతి కుమార్ పేరు పిలిచారు. దీంతో డికె అరుణ అనుచరులు ఒక్కసారిగా ఆగ్రహానికి గురై గో బ్యాక్ శాంతి కుమార్ అంటూ నినాదాలు చేశారు. డికె అరుణను ఓడించడానికి పనిచేసిన కార్యకర్తలపై చర్యలు తీసుకోలేదు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే శాంతి కుమార్ మద్దతు దారులు కూడా వేదిక వద్దకు చేరుకొని శాంతి కుమార్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఇరు వర్గాల వారు నినాదాలు, ప్రతి నినాదాలు చేయడంతో కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అగ్రనాయకులు జోక్యం చేసుకొని పరిస్థితిని సద్దుమనిగించారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పెరిగిన వరద ప్రవాహం

### - ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది
### - 9 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల 75 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,991టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 9 గేట్లు ఎత్తి 35,820 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 34,286 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 44 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా550 కుడి కాలువ ద్వారా 480 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీటిని మొత్తం 72,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.


## వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలి
- రేషన్ కార్డులు పంపిణీ ప్రజా ప్రతినిధులను సంప్రదించి అన్ని మండలాల్లో పూర్తి చేయాలి
- ఉమ్మడి జిల్లా స్పెషల్ అధికారి జి. రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవి నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి లతో కలిసి రెవెన్యూ,మున్సిపల్,ఇరిగేషన్,వైద్య ఆరోగ్య శాఖ,అగ్నిమాపక శాఖ,విద్యుత్,మత్స్య,వ్యవసాయ శాఖ,పశు సంవర్ధక శాఖ,ఆపద మిత్ర వాలంటీర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాకాలం లో విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త ప్రణాళిక,సీజనల్ వ్యాధులు నియంత్రణ,వ్యవసాయ పంటలకు ఎరువులు లభ్యత,రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షించి తగు సూచనలు చేశారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారని,ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాల వారీగా స్పెషల్ ఆఫీసర్ లను పర్యవేక్షణ కు నియమించి నట్లు తెలిపారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ననుసరించి భారీ వర్షాలు కురిసినా ఎటువంటి విపత్తు ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు వరద నీరు చేరే ప్రాంతాలు గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సిద్ధంగా ఉండాలని అన్నారు. వానాకాలం లో పంటల సాగు,ఎరువులు లభ్యత పై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు జిల్లాలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. జిల్లాల్లో ఆరు మండలాల్లో పంపిణీ పూర్తి చేసినట్లు పౌర సరఫరాల అధికారి వివరించారు.అన్ని మండలాల్లో ప్రజా ప్రతినిధులను సంప్రదించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొత్త రేషన్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 24%ఇ%7 కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వర్షాకాలం లో విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలపై మీడియా ద్వారా అవగాహన కలిగించినట్లు తెలిపారు.మాజీ సైనికులు,స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆపద మిత్ర వాలంటీర్ లుగా 100 మందికి విపత్తులు సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యత నిచ్చి మున్సిపల్,పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,సి.పి. ఓ రవీందర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,అర్.డి. ఓ నవీన్, పశు సంవర్ధక అధికారి డా మధు సూధన్,మత్స్య శాఖ అధికారి రాధా రోహిణి,అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి టి మాధవి దేవి కి స్వాగతం పలికిన వనపర్తి జిల్లా కలెక్టర్, జడ్జిలు....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని ఎస్.డి.యం న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి కి పూల మొక్కతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వాగతం పలికారు శనివారం వనపర్తి జిల్లాలో ఉన్న ఎస్.డి.యం. న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ వేడుకలకు తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వనపర్తి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు జడ్జిని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం నుండి సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రెటరీ వి. రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘనస్వాగతం



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన బిజెపి కార్యకర్తల సమ్మేళనానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావుకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మొదటిసారి మహబూబ్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా జిల్లా సరిహద్దు బాలానగర్ నుండి మహబూబ్‌నగర్ సభా వేదిక వరకు భారీ ర్యాలి నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున పూలమాలలు, బ్యాండ్ బాజాలతో ఆయనకు స్వాగతం పలికారు.

### భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలి...



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్–నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని భూ నిర్వాసితుల జిల్లా నాయకులు పుంగనూరు ఆంజనేయులు, గోవిందరాజ్, అన్నారు.మండల పరిధిలోని కాచ్ వార్, కాట్రేవుపల్లి, ఎర్నగన్ పల్లి,వివిధ గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందించి తహసిల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశవులు,రవీందర్ రెడ్డి,రాజు,రవికుమార్, నరసప్ప, శ్రీశైలం, వెంకటప్ప, బీరప్ప, నరసింహులు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమర వీరులకు ఘన నివాళి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కార్గిల్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక కార్గిల్ చౌరస్తా లో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మై భారత్ డిస్టిక్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ అనిల్ గౌడ్ మాట్లాడుతూ నాటి కార్గిల్ యుద్ధంలో మన దేశ సైనికులు చూపిన ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.దేశంలో ఏర్పడే విపత్తుల్లో సహాయం చేయడంలో ఆర్మీ ముందుంటుందని యువత దేశభక్తిని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం డైరీలను పెన్నులను అందించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎస్ఐ సాయిబాబా మాట్లాడుతూ నేటి యువత దేశ భద్రత కోసం ఆర్మీలో చేరాలని పిలుపునిచ్చారు కార్గిల్ యూత్ సభ్యులు బాలాంజనేయులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన భారత జవానుల త్యాగం కొనియాడుతూ తమ వీధి పేరు కార్గిల్ చౌరస్తాగా పెట్టుకోవడం గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కార్గిల్ యూత్ సభ్యులు బసిరెడ్డి, హర్షవర్ధన్, అశోక్ బాబు, భీమ్ రెడ్డి, అరవింద్,అయ్యప్ప, మహేష్, బాల్ రాజ్, శంకర్ టీచర్, విజయ్, పోలప్ప, కనకప్ప, పోలీస్ సిబ్బంది వీరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** శ్రీ విజయ రాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మొదటి పుణ్యతిథి సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శ్రేణి కుమార్ తన భార్య కీశే, సరళ బాయి జ్ఞాపకార్థం శనివారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు భరత్ శెట్, లాల్ చంద్ జైన్, అడ్వకేట్ మహిపాల్ రెడ్డి, శివరాజప్ప సౌకరి, పూజారి ప్రభు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత ,అమృత ,సుప్రజా, అశోక్, నరేందర్, ఖాసీం ఆలీ,నర్సిములు, స్వీపర్ రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్.పి.డి.జానకి తో కలిసి మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో నార్కోటిక్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని అన్నారు గురుకుల పాఠశాలలు, కళాశాల లలో మాదక ద్రవ్యాలు పై ఉపాద్యాయులు నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి డ్రగ్స్ వినియోగించిన పోలీస్ లకు సమాచారం అందించాలని అన్నారు.పాఠశాలల వద్ద చాక్ లెట్ రూపంలో డ్రగ్స్ సరఫరా చేసే ప్రమాదం ఉందని,ఇటువంటి జరుగకుండా పోలీస్ శాఖ,పాఠశాల యాజమాన్యాలు నిఘా,పర్యవేక్షణ చేయాలని అన్నారు. విధ్యార్థులు ఎవరైనా డ్రగ్ కు అలవాటు పడుతున్నారా లేదా అని, వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విధ్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్ళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్స్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా వుంచాలని, ప్రతి నెల ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రావాణాపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. సమావేశం లో జిల్లా ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్.నర్సింహ రెడ్డి, వివిధ విద్యాసంస్థలకు, వివిధ చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయాలి. - అదనపు కలెక్టరు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** నారాయణపేట జిల్లాలో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో వైద్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో 54 ప్రకారం ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి, జనరిక్ మందుల ప్రమోట్ చేసేలా చూడాలని చెప్పారు. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని జనరిక్ మెడికల్ స్టోర్ లు ఉన్నాయని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా జిల్లాలో మక్తల్, కోస్గి, నారాయణపేట పట్టణంలో మొత్తం మూడు ఉన్నాయని పీవో బిక్షపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, వైద్య విధాన పరిషత్ నుంచి ఏ వో గంగాధర్, జిల్లా ఆస్పత్రి వైద్యులు శైలజ, ఆదిత్య, ఐఎంఏ ( ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మసిస్ట్ తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ది లక్ష్యం... విద్యాశాఖ అధికారుల ది నిర్లక్ష్యం...

- గాడ నిద్రవస్థలో వనపర్తి జిల్లా విద్యాశాఖ...?
- దినపత్రికలో వార్తలు వస్తే తప్ప స్పందించని కొత్తకోట ఎంఈఓ...
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శివం యుపిఎస్ పాఠశాల. జ్ఞాన శ్రీ కోచింగ్ సెంటర్లకు నోటీసులు ఇచ్చిన ఎంఈఓ..







**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు. ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్. అసౌకర్యాల తో విద్యార్థులు అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలు అవుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు తమ గాడ నిద్ర నుండి మేలుకోవడం లేదు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రతిరోజు ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్య బోధన. సౌకర్యాలు. అసౌకర్యాల తీరును పర్యవేక్షిస్తూ జిల్లా. మరియు మండల విద్యాశాఖ అధికారులను. పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అప్రమత్తం చేస్తున్న జిల్లాలో విద్యాశాఖ అధికారులు మాత్రం తమ నిర్లక్ష్యాన్ని విడటం లేదు.. జిల్లాలో చాలా మండలాల్లో అనుమతి లేని కోచింగ్ సెంటర్లు. హాస్టల్స్ నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు దీని వెనుక ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు పాఠశాలల యజమాన్యాల దగ్గర అధికారులకు ప్రైవేటు లావాదేవీలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొత్తకోట పట్టణంలో అనుమతులు లేని కోచింగ్ సెంటర్ లపై శుక్రవారం సూర్య దినపత్రికలో శివం యుపిఎస్ పాఠశాల జ్ఞాన శ్రీ కోచింగ్ సెంటర్ల లో పాఠశాలల అనుమతులు తీసుకొని అక్కడ ఉదయం నుండి రాత్రి వరకు కోచింగ్ సెంటర్లు హాస్టల్స్ నిర్వహిస్తున్నట్లు కథనాలు రావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య అక్కడికి వెళ్లి పరిశీలించగా ఆ రెండు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు హాస్టల్స్ నిర్వహిస్తున్నట్లు తేలిపోయింది. ఎంఈఓ కృష్ణయ్య పాఠశాలలు నిర్వహిస్తున్న వారిని ఎం ఆర్ సి కి పిలిచి నోటీసులు జారీ చేశారు మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో కఠినంగా చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.. జిల్లాలో దాదాపు అన్ని ప్రధాన పట్టణాల్లో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు కొనసాగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

## తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రావుకు స్వాగతం



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రంలో ర్యాలీగా ఘన స్వాగతం పలికారు. మరికల్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గొంగడి గొర్రె పిల్లను మాదసి కురువ సంఘం సభ్యులు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు. నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్. సీనియర్ నాయకులు నాగురావు నామాజీ. రతన్ పాండు రెడ్డి. కొండయ్య.కర్నె స్వామి. జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్. తిరుపతి రెడ్డి.పోలమణి రమేష్ వివిధ గ్రామాల బిజెపి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనపల్లి లో మెగా హెల్త్ క్యాంప్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం శాసనపల్లి గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని డాక్టర్లు చందన, శిరీష, మంజుద్ సూచించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు శాసనపల్లి గ్రామంలో టీబీ, ఛాయా వంటి వ్యాధుల నిర్ధారణకు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంఫ్ లో డాక్టర్లు మాట్లాడుతూ ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సందేహాలు ఉన్నా, తక్షణమే ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు.

## మాజీ సైనికులను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** భారత జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్గిల్ విజయోత్సవ దివస్ వేడుకల్లో మాజీ సైనికులను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికుల పాత్ర మరువలేము. ఆనాడు పాకిస్థాన్ దుచ్చర్యలను తిప్పికొట్టి మన సైనికులు చేసిన పోరాటం వల్లే కార్గిల్ ను మనం కాపాడుకోగలిగాము. అందుకే మనమంతా ఈ దేశ సైనికుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి నాయకులు శ్యామ్ రావ్, డబ్బిలేటి నరసింహ, పాండు, గాంజ సాయి,మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలి జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ ఐపీఎస్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ ఐపీఎస్ కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని, అలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్లను మరియు జిల్లా పోలీస్ కార్యాలయం ను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సి. ఐ రవి బాబు కు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై. మొగులయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ ఏ.ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు సిసి లోహిత్ రెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్మింగ్లో జాతీయస్థాయి అవార్డు అందుకున్న పాలమూరు బిడ్డ



**పాలమూరు మేజర్ న్యూస్:** జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాలమూరు జిల్లాకు చెందిన పర్ణికా అనన్య మొదటి స్థానంలో నిలిచారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన అటల్ భారత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అవార్డును ఒలంపియన్ అశోక్ ధ్యాన్ చందు, ఎంపీ రవి కిషన్ మనోజ్ తివారి చేతుల మీదుగా అందుకున్నారు. ఇప్పటివరకు 74 మెడల్స్ ను సాధించినట్లు ప్రస్తుతం నారాయణపేట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న పర్ణిక అనన్య తండ్రి రమేష్ తెలిపారు. హైదరాబాద్ బ్లూ డాల్ఫిన్స్ సిమ్మింగ్ క్లబ్ స్విమ్మింగ్ కోచర్ దినేష్ రాజూరి శిక్షణ పొందుతున్నారని, హైదరాబాద్ జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అతి చిన్న వయసులో సిమ్మింగ్ లో శిక్షణ పొంది జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల ఫర్నిక అనన్య తల్లిదండ్రులు, బంధువులతో పాటు క్రీడాకారులు, పలువురు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి,ఐఏఎస్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్నందుకు జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది ప్రమాదాలు జరగకుండా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రజలు వెళ్లకుండా దారి మళ్ళించాలని అందుకు ఫ్లెక్సీ, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, త్రాగునీరు కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ స్పందిస్తూ, జిల్లాలో మాములు సాధారణ వర్షపాతం నమోదైనదని, ప్రమాదకరమైన పరిస్థితులు లేవని తెలిపారు. అయినప్పటికిని జిల్లాలోని అన్ని మండలాలలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న పాత గృహాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాంతాలలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను సరి చేయడంతో పాటు క్లోరినేషన్ చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఫ్రైడే ఫ్రైడేగా నిర్వహిస్తూ, మురికి కాల్వలను పరిశుభ్రం చేయడం జరుగుతుందని, రోడ్లపై మురికి నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. డెంగు మలేరియా చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండ అన్ని తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని వారికి అవసరమైన యూరియా, ఫర్టిలైజర్ లను అందుబాటులో ఉంచమని తెలిపారు. ప్రస్తుతము జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే 6052 కొత్త కార్డులు మంజూరు చేసి గ్రామ సభలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 29 వేల మంది పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసు శాఖ కూడా అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉందని, సాధారణ వర్షపాతం నమోదు అయినందున ఇక్కడ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ ప్రగతి, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, డి.ఎస్.పి. మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం పేమెంట్ ను వెంటనే రైతులకు ఇవ్వాలి

**- పేమెంట్ ఇవ్వడంలో కంపెనీలపై సాకులు చెబుతున్న ఆర్గనైజర్లు.**

**- సంవత్సరం దాటినా రైతులకు అందని డబ్బులు.**

**- ప్రస్తుతం వేసిన పంటకు రైతులకు పెట్టుబడి ఇవ్వాలి.**

**- రైతులకు సకాలంలో పేమెంట్ ఇవ్వకుంటే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం..**

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులకు డిసెంబర్ నెలలో రావాల్సిన పేమెంట్ ఇప్పటివరకు ఇవ్వకుండా కంపెనీల పేరు చెప్పి రైతులను అన్యాయం చేయడం సరికాదని వెంటనే రైతులకు పేమెంట్ చెల్లించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....30 సంవత్సరాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులను అనేక రకాలుగా దోపిడీ చేయడమే కాక, పంట ఇచ్చిన తర్వాత మూడు నెలల్లోపు పేమెంటు చేయాల్సి ఉండగా అనగా డిసెంబర్ రావాల్సి ఉండగా సంవత్సరం దాటిన కూడా ఇప్పటివరకు రైతులకు పేమెంట్ నివ్వకుండా రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుతం వేసిన పంటకు పెట్టుబడులు ఇవ్వడం లేదని, దీంతో విత్తనపత్తి రైతులు పెట్టుబడి కూలీలు, వ్యవసాయ కూలీ ఖర్చులు నిమిత్తం పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అట్టి పెట్టుబడులను అందజేయాలని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరకు పెద్ద ఎత్తున రైతులు చేరుకొని నిరసన చేపట్టగా జిల్లాలో రైతు పండించిన విత్తనపత్తి పూర్తి మొత్తంలో కొనుగోలు చేయడానికి జిల్లా కలెక్టర్ సీడ్ కంపెనీ ప్రతినిధులు మరియు అర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేసి లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీలను ప్రస్తుతం ఆర్గనైజర్లు తుంగలో తొక్కారని మండిపడ్డారు. గత సంవత్సరం రైతుకు ఇవ్వాల్సిన పేమెంటును ఇప్పటిదాకా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెట్టడమే కాకుండా, కంపెనీలు పెట్టుబడులు ఇవ్వడం లేదని ఆర్గనర్లు చెప్పే మాటలు మరో కొత్త నాటకానికి సిద్ధమయ్యారని అన్నారు. కేవలం మూడు నెలల్లోపే పేమెంట్ ఇవ్వాల్సి ఉండగా రైతుపై అనేక రకాలుగా వడ్డీలు వసూలు చేయడమే కాక ప్రస్తుతం వేసిన పంటలకు పెట్టుబడులు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున జిల్లాలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని త్వరలోనే దీనిపై ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేస్తామని డిమాండ్ చేశారు. రైతు పక్షాన న్యాయ పోరాటానికై అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,నాయకులు గోపాల్ చిన్న రాముడు,శాంతన్న,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## చదువును నమ్ముకుంటే ఎలాంటి కష్టానైనా జయించవచ్చు...





**బాలానగర్, మేజర్ న్యూస్ :** చిన్ననాటి విద్యార్థి దశ గుర్తుకొస్తుందని ఆనాటి పాత జ్ఞాపకాలు పాఠశాల స్నేహితులు గుర్తుకొస్తున్నారని చదువుతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతామని చదువుకుంటే విద్య ద్వారా ప్రపంచంలో పేరు ప్రఖ్యతలు సంపాదించవచ్చని ఐఆర్ఎస్ సింగరేణి క్యాలరీ సంస్థ సీఎండీ ఎన్. బలరాం నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య బోధన ఉంటుందని తెలిపారు. శనివారం ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దరేపల్లి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో రామ్కి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని బలరాం నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ.. తాను కూడా పెద్ద రేవల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించడం జరిగిందని, తమ స్వగ్రామమైన తిరుమలగిరి నుండి సుమారు ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చేవాళ్ళమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్కి ఫౌండేషన్ అధినేత వెంకటరామిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. జగన్ నాయక్, గ్రామస్తులు కురువ శ్రీను, లింగారెడ్డి, చెన్నకేశవులు, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపులో రూ.7,56.493 లు హుండీ ఆదాయం



**చిన్న చింతకుంట , మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కు అమావాస్య పున్నమి రోజు సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామి వారి హుండీలో భక్తులు వేసిన నగదును శని వారం లెక్కించారు.ఆలయ చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి ఈవో. మదనేశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ పరిశీలకులు. శ్రీనివాసులు సమక్షంలో భక్తులు హుండీ లో సమర్పించిన నగదును లెక్కించగా రూ.7,56,493,లు హుండీ ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. .ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు. భాస్కరాచారి. శేఖర్. భారతమ్మ. నాగరాజు బాదం వెంకటేశ్వర్లు రాములు చక్రవర్ధన్ రెడ్డి కమలాకర్ ఆలయ అర్చకులు నంబి వెంకటయ్య సత్యనారాయణ అనంత విజయ్ వీరితోపాటు మహిళా సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

## బీచుపల్లి రాయుడిని దర్శించుకున్న భక్తులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎర్రవల్లి మండలం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. సమీపంలోని పవిత్ర కృష్ణా నదిలో స్నానమాచరించి శివాలయం, శ్రీరామాలయం, సరస్వతి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు మారుతి, వాల్మీకి పూజారులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, పెబ్బేరు, కర్నూలు, వనపర్తి తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను ముందస్తు అరెస్ట్



**ఐజ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికులను ఐజ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. మున్సిపల్ కార్మికులకు 26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాదులో జరిగే ధర్నాకు బయలుదేరుతారని సందర్భంగా రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.ప్రభుత్వం రెండవ పీఆర్సీలో మినిమం రూ. 26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్ లో ధర్నా చేపట్టేందుకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చింది. దీంతో అయిజ మున్సిపల్ కార్మికులు ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. మహేందర్ నరేష్ సురేష్ రాకేష్ అడివిన్న వీరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో జర్నలిస్టు సురేష్ మృతి.



**వనపర్తి మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో పెబ్బేరు పట్టణమునందు సంత బజారుకు దగ్గరలో ఉన్న తోక సురేష్(40) తన ఇంటి దగ్గర కొళాయి మోటారు కనెక్షన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్తు ప్రమాదము జరిగి అక్కడికక్కడే మరణించడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తోక సురేష్ గత కొంతకాలంగా పొలిటికల్ పవర్ అనే దినపత్రికలో శ్రీరంగాపూర్ మండలం విలేకరుగా పనిచేస్తున్నాడు. శనివారం పెబ్బేరు తన ఇంటికి నీళ్లు పట్టే క్రమంలో మోటారు కు కరెంటు పెడుతుండగా కరెంట్ వైర్ కు ప్లగ్ లేకపోవడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కి గురై నీళ్ల గుంతలో పడి అక్కడికక్కడే మరణించడం జరిగింది.

# వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...

- విద్యార్థులు మెస్ కమిటీల తో పాటు భోజనం రిజిస్టరు నిర్వహించాలి.....
- గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుండి అత్యధికంగా ఐ.ఐ.టి/ఎన్.ఐ.టి ల్లో సీట్లు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలి.....
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు, విద్యాలయాల్లో భోజనం చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. వంట గది, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో గల నర్సింగ్ కళాశాల, మర్రి కుంట వద్ద గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. నర్సింగ్ కళాశాల వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఖచ్చితంగా ఉండాలని, రిజిష్టర్ నిర్వహణ జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే వంట సరుకు పై చివరి గడువు తేదీ పరిశీలించాలని, గడువు తీరిన సరుకు, నాణ్యత లేని సరుకు వస్తె తిరిగి పంపించాలని, ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. అనంతరం మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు. ఐఐటి, ఎన్ఐటి లలో ఎంతమంది సీట్లు సాధించారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 11 మంది విద్యార్థులు ఐఐటీలో సీటు సంపాదించాలని ప్రిన్సిపల్ వివరించారు. స్పందించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం ఈ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సంపాదించే విధంగా బోధన జరగాలని సూచించారు. సీట్లు పొందిన వారిని, అధ్యాపకులను కలెక్టరేట్ లో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 9, 11 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్ తరగతులు నిర్వహించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పైథాగ్రస్ సబ్జెక్ట్ బోధించిన కలెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పైథాగ్రస్ సబ్జెక్ట్ లో ప్రశ్నలు వేసి బోర్డు పై సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇవ్వడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఐటి ప్రవేశ పరీక్షల్లో సమస్యలు సులువుగా, త్వరగా సమాధానం ఎలా చేయాలో మెళుకువలు నేర్పించారు. ఈసారి అత్యధిక విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు సంపాదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## వనపర్తికి మేలు చేస్తే అభినందిస్తాం, కీడు చేస్తే ప్రశ్నిస్తాం,ఎదిరిస్తాం: సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తికి మేలు చేస్తే అభినందిస్తాం, కీడు చేస్తే ప్రశ్నిస్తాం, ఎదిరిస్తాం: ఇదే మా ఎజెండా అని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా నాయకులు అన్నారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో మా పోరాట ఫలితంగా 600 కుటుంబాలకు మేలు చేసే విధంగా చిట్యాల డబుల్ బెడ్ రూమ్ లకు రోడ్డు వేయడాన్ని స్వాగతిస్తున్నాం. అక్కడ మిగతా సౌకర్యాలు కూడా చేయాలని సంబంధిత ఎమ్మెల్యే గారిని కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తున్నాం . డబుల్ బెడ్ రూమ్ కు వెళ్లడానికి వేసే రోడ్డుకు స్థలం ఇచ్చిన దాత రమేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నాము. గత కొన్ని రోజులుగా అఖిలపక్ష ఐక్యవేదిక పలు అంశాలపై పోరాటం చేస్తూ వస్తున్నది. కొన్ని విషయాలలో స్పందిస్తూ వాటిని సరిచేస్తున్న ఎమ్మెల్యే గారికి సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, వనపర్తి లో జరిగే పలు అవినీతి, అక్రమాలను కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని, ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి ప్రధాన అంశంగా తీసుకుని అవినీతిపరులను ఓడిస్తామని, మున్సిపాలిటీలో నీతివంతంగా పాలన జరిగే విధంగా సూచనలు ఇస్తూ అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రజలకు మేలు జరిగే విధంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. టఫ్ ఐ.డీ.సీ నిధులు కొందరు కింది స్థాయి నాయకులు ఇష్టానుసారంగా వాడుతున్నారని అవసరమైన చోట కూడా రోడ్లు కాలువలు వేయాలని ప్రజల కోరుతున్నారని అవసరమైతే ఐక్యవేదిక తరపున మేము సూచిస్తామని ఎమ్మెల్యే గారినీ కోరడమైనది. అలాగే వనపర్తి జిల్లాలో కూడా ఎక్కడ అవసరమైనా అక్కడ ఐక్యవేదిక పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు దారులున్న ఆర్టిసి బస్సు కు నోచుకోని చెన్నూర్లు







**గోపాలక్పేట మేజర్ న్యూస్ :** రాజులు పోయారు రాజ్యాలు పోయాయి పాలకులు వస్తున్నారు పోతున్నారు అయినప్పటికీ ఈ గ్రామానికి ఆర్టీసీ బస్సు నోచుకోవడం లేదు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం రోడ్డు సౌకర్యం ఉండాలి కానీ ఈ ఊరికి మూడు దారులు ఉన్న ఆర్టీసీ బస్సు కు మాత్రం నోచుకోవడం లేదు. ఎటు వెళ్లాలన్న మూడు కిలోమీటర్లు దూరం నడవాల్సిందే లేదంటే ప్రైవేటు వాహనాల పై ఆధారపడాల్సిందే ఇది చెన్నూరు గ్రామం దుస్థితి మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి గోపాలపేట నుండి చెన్నూరు ఒక దారి మండల పరిధిలోని తాడపత్రి నుండి చెరువు కట్ట పైన ఒక దారి వనపర్తి నుండి బుద్ధారం వెళ్లే రోడ్డు నుండి మరొక దారి ఉన్నది అయినప్పటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు విద్యార్థులు పాఠశాలకు రావాలంటే గోపాలపేటకు నడిచి కానీ సైకిళ్లతో గాని లేదంటే ఆటోల పైన వెళ్లవలసి వస్తుందని అంటున్నారు గ్రామాల నుంచి ఎటు వెళ్లాలన్న తాడపత్రి నుండి గాని గోపాల్పేట నుండి గాని నడిచి వచ్చి బస్సు ఎక్కవలసిందే గతంలో టిడిపి పాలనలో కొద్ది రోజులు బస్సులు అప్పటి ఎమ్మెల్యే బాలకృష్ణయ్య ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి నుండి చెన్నూరు చిట్యాల వరకు సెటిల్ బస్సు నడిపించారు అది కేవలం కొద్ది రోజులు మాత్రమే బస్సులు నడిపారు కానీ అప్పటినుండి నేటి వరకు ఆర్టిసి బస్సు కు నోచుకోవడం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామానికి ఆర్టిసి బస్సును నడిపించాలని ముక్త హస్తాలతో కోరుతున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మా గ్రామం పై ప్రత్యేక శ్రద్ధతో చొరవ తీసుకొని గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం ఏప్పటినుంచి గ్రామస్తులు కోరిక కాబట్టి ఈ సమస్య తీర్చాలని కోరుతున్నాము ఎన్నో ఏళ్ల నుంచి ఆర్టిసి బస్సు కోసం ఎదురు చూస్తున్నాం అని గ్రామస్తులు నాగరాజు కోరారు. ప్రైవేట్ వాహనాల ప్రయాణం సురక్షితం కాదని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని ఆర్టీసీ అధికారులు ప్రచారం చేస్తున్నారని కానీ చెన్నూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలపైనే ఆధారపడాల్సి వస్తుందని ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలని గ్రామస్తుడు మహేష్ రెడ్డి కోరారు.

## ప్రమాదకరంగా మారిన గుంత



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో బీటీ రోడ్డు పక్కన ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. ఈ రోడ్డుపై ఈర్ల బండ, పాగుంట, వెంకటాపురం, నీలహల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. ప్రస్తుతం ముసురు వర్షం కారణంగా ఆ గుంతల్లో వర్షపు నిర్మించిపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుంది ఏమాత్రం జాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నిత్యం వివిధ పనులపై ఈ గ్రామాల ప్రజలు గద్వాల జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. రాత్రి సమయాల్లో ప్రయాణం చేసే వారికి ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కు ఘన స్వాగతం పలికిన భాజపా శ్రేణులు ...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామచంద్రరావు తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా బాలానగర్ బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. శనివారం ఈ మేరకు బాలానగర్ మండలం పెదయ్యల్లి చౌరస్తాలో ఉదయం 11 గంటలకు భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తో పాటు ఎంపీ డీకే అరుణమ్మకు స్వాగతం పలికారు. బిజెపి మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో పెద్దయ్యపల్లి చౌరస్తాకు చేరుకుని పెద్ద ఎత్తున మహబూబ్ నగర్ వైపు కాన్వాయ్ తో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూతులు లేవల్ అధ్యక్షులు, భాజపా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగిందని, జయప్రద చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ వెల్లడించారు.

## వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో గల నర్సింగ్ కళాశాల, మర్రి కుంట వద్ద గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. నర్సింగ్ కళాశాల వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఖచ్చితంగా ఉండాలని, రిజిష్టర్ నిర్వహణ జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే వంట సరుకు పై చివరి గడువు తేదీ పరిశీలించాలని, గడువు తీరిన సరుకు, నాణ్యత లేని సరుకు వస్తే తిరిగి పంపించాలని, ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. అనంతరం మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు. ఐఐటి, ఎన్ఐటి లలో ఎంతమంది సీట్లు సాధించారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 11 మంది విద్యార్థులు ఐఐటీలో సీటు సంపాదించాలని ప్రిన్సిపల్ వివరించారు. స్పందించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం ఈ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సంపాదించే విధంగా బోధన జరగాలని సూచించారు. సీట్లు పొందిన వారిని, అధ్యాపకులను కలెక్టరేట్ లో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 9, 11 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్ తరగతులు నిర్వహించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పైథాగ్రస్ సబ్జెక్ట్ బోధించిన కలెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పైథాగ్రస్ సబ్జెక్ట్ లో ప్రశ్నలు వేసి బోర్డు పై సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇవ్వడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఐటి ప్రవేశ పరీక్షల్లో సమస్యలు సులువుగా, త్వరగా సమాధానం ఎలా చేయాలో మెళు కువలు నేర్పించారు. ఈసారి అత్యధిక విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు సంపాదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఈజిపి పథకం గురించి యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి ...

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపించే పీఎంఈజీపి(ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం) పథకం గురించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పీఎంఈజీపి, పీఎం విశ్వకర్మ పథకాల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపించే పీఎంఈజీపి పథకం గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా నిరుద్యోగ యువత పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గాలు సృష్టించుకోవడానికి సులభతరం అవుతుందని చెప్పారు. పీఎంఈజీపి పథకానికి సంబంధించిన ప్రయోజనాలను తెలియజేసే విధంగా పోస్టర్లను రూపొందించి అన్ని బ్యాంకుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో పీఎంఈజీపి పథకానికి దరఖాస్తు చేసుకొని తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులందరితో సమావేశం ఏర్పాటు చేసి తిరస్కరణ గల కారణాలను వారికి తెలియజేయాలన్నారు. తద్వారా వారు మళ్లీ తప్పులను సరిచేసుకొని కావాల్సిన డాక్యుమెంట్లను సమర్పించి పీఎంఈజీపి పథకాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతారని చెప్పారు. అదేవిధంగా బ్యాంకర్లు చిన్న చిన్న కారణాలతో తిరస్కరణ చేయకుండా, వారికి అవగాహన కల్పించి సవరణలు చేయించి దరఖాస్తులను ప్రాసెస్ చేసే విధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే బుధవారం నాడు తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారికి ఆదేశించారు. ఈ పథకాలపై నిరుద్యోగులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత జిల్లా పరిశ్రమల శాఖ, తెలంగాణ ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి(కేవీఐ బీ) పై ఉందని కాబట్టి వారు ఆ దిశగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ఏడాది పీఎంఈజీపీ కింద 500 దరఖాస్తులు లక్ష్యంగా పనిచేయాలన్నారు. స్వయం సహాయక మహిళా బృందాలకు కూడా పీఎంఈజీపీ కింద రుణ సౌకర్యం కల్పించే అవకాశం ఉందని వారిని కూడా ఇందులో దరఖాస్తులు చేయించాలని కలెక్టర్ డి ఆర్ డి ఓ పిడికి సూచించారు. అదేవిధంగా పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న 62 దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవి ఏ ఏ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయో తెలుసుకుని తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. సమావేశానికి కె వి ఐ సి ప్రతినిధి హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎంఈజీపీ రుణాలను యువత వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ఎల్ డి ఎం శివకుమార్, కెవిఐబి ప్రతినిధి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.

## వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ సభ్యులుగా నియమించాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వనపర్తి జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి జనార్ధన్ కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ఉప తాసిల్దార్ తిలక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు వికలాంగులకు సమాజంలో సమాన పౌరులేనని వికలాంగుల హక్కుల చట్టం 2016 ఐక్యరాజ్యసమితి వికలాంగుల చట్టం లోని మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ పురపాలక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్ లాంటి స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు అర్హులైన వికలాంగులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది వికలాంగులు వారి కుటుంబాలతో కలుపుకొని 80 లక్షలకు పైగా జనాభా ఉందని ఇప్పటికి ప్రభుత్వాలు వికలాంగులకు స్థానిక సంస్థలలో అవకాశాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా తగిన మార్గదర్శకాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంలీ, రాజు, భాగ్యమ్మ మహేందర్ ,తదితరులున్నారు.

## కనపడకుండా పోయిన వ్యక్తివ్యవసాయ పొలంలో పడి మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** రెండు రోజుల క్రితం కేశంపేట గ్రామంలో కనిపించ కుండా పోయిన వ్యక్తి వరి పొలాల్లో పడి మృతి చెందడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు, మండల పరిధిలో ని కేశంపేట గ్రామానికి చెందిన మండ్ల నరసింహ (50)సం.ఎగల వ్యక్తి రెండు రోజుల క్రితం పొలం పనులకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రియినా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు రాత్రి సమయంలో తమ వ్యవసాయ పొలాలు, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ దొరకలేదు. నరసింహ కు భార్య, ఒక కొడుకు,ఒక కుమార్తె ఉన్నారు. శుక్రవారం రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో తన తండ్రి కనిపించకుండా పోయినట్టు కొడుకు కురుమయ్య ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కుటుంబ సభ్యులు శనివారం కూడా పరిసర ప్రాంతాలలో వెదుకగా మధ్యాహ్నం తమ సొంత పొలంలోని వరి చేనులో పడి ఉన్న నరసింహ మృత దేహంతో కనిపించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుడికి అప్పుడప్పుడు ఫిట్స్ వస్తుందని, ఫిట్స్ వల్లే మృతి చెంది ఉంటారన్నారు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని రేవల్లి ప్రభుత్వ ఆస్పిటల్ లోని మార్చురికి తరలించి దర్యాప్తు చేస్తునట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి కర్రోల్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన సిహెచ్ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోల్ల స్వప్న భాస్కర్ స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గాజుల శ్రీను మన్యం నాయ క్ మతిన్ డి నాగరాజు బాలు రాజశేఖర్ బిక్షపతి ఉన్నారు.

## పొగాకు ధూమపానం పైన అవగాహన కలిగి ఉండాలి




**బిజినాపల్లి మేజర్ న్యూస్:** పొగాకు ధూమపానం వంటి ప్రాణాంతకమైన పదార్థాల పైన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని వట్టెం బాలికల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు శనివారం మండల పరిధిలోని వట్టెం బాలికల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల చేత గ్రామంలోని పురవీధుల గుండా పొగాకు మద్యపానం గుట్కా వంటి ప్రాణాంతకమైన పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించారు పొగాకు వంటి ధూమపానం బారిన పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తద్వారా తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాటిని దూరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రైన్ కోట్ అందజేత



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో మున్సిపల్ కార్మికులకు చైర్ పర్సన్ కోనేటి పుష్పలత చేతుల మీదుగా రైన్ కోట్లు అందజేశారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలం కావున ప్రతి ఒక్క కార్మికుడు తడవకుండా విధులకు హాజరు కావాలనే ఉద్దేశ్యంతో పాటు వారు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు రేయిన్ కోర్టులు, బ్లౌజులు అందించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సలహా మేరకు కార్మికుల శ్రేయస్సు కోసం వారికి అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, మున్సిపల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ,కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి,బుక్క మహేష్ శశికిరణ్, రహీం, నరేష్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీడీఎంఏ కార్యాలయ ముట్టడికై తరలిన మున్సిపల్ కార్మికులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో చలో సీడీఎంఏ కార్యాలయం ముట్టడికై గద్వాల పట్టణ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సక్రమంగా అందేలా చూడాలని తదితర డిమాండ్లతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతి మున్సిపాలిటి నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారని సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఘట్టన్న, జిల్లా కోశాధికారి మహేష్ కుమార్, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ,రవి మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి తెగులుపై రైతులకు అవగాహన



**మక్తల్ మేజర్ న్యూస్ :** వరి పంటలో కలుపు నివారణ ముందుగా గుర్తించి చర్యలు చేపడితే మంచి దిగుబడి సాధ్యమని ఏరియా జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ సూచించారు.మండల పరిధిలోని పస్పుల గ్రామ రైతు వేదికలో నాగార్జున కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు వరి పంట పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వరి సాగులో కలుపు నియంత్రణ కు ఉపయోగించాల్సిన మందులు పాటించాల్సిన పద్దతులు నీటి యాజమాన్యత అలాగే వరి సాగు లో తెగుళ్లు రాకుండా ముందుగా ఉపయోగించాల్సిన మందులు తీసుకోవల్సిన జాగ్రతలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పూర్ణచంద్ర రెడ్డి, ఆశప్ప, రాజేంద్ర ప్రసాద్, రవి, లక్ష్మీకాంత రెడ్డి, భరతసింహ రెడ్డి, పట్వారీ అంజి, ఏరియా జనరల్ మేనేజర్ అనిల్, సీనియర్ రీజినల్ మానేజర్ కిశోర్ , దినేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రత్యేక “పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం

**- మురికి కాలువలు పూడికమయం**

**- రోడ్లపైనే మురుగు పరుగు, వృద్ధి చెందుతున్న దోమలు, ఈగలు**





**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రత్యేకాధికారుల పాలనలో ఆయా గ్రామీణ పల్లెల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారై పడకేసింది. కేటాయించి జిపిలో విధులు నిర్వర్తించాల్సిన ప్రత్యేక అధికారులు అటువైపు కన్నెత్తి. చూడకపోవడంతో ఆయా గ్రామాల అభివృద్ధి ,ప్రజల సంక్షేమం గాలిలో దీపంలా మారి పల్లెలన్ని మసగబారి పోతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. దాంతో పల్లెల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ, చెత్తాచెదారం పేరుకుపోయి, దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీనివల్ల ప్రజారోగ్యం దెబ్బతిని, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాద పొంచివుంది. మురికి కాలువలు పూడికమయంతో పేరుకుపోయి రోడ్లని మురుగు కంపుతో జలమయమై ఆయా కాలనీ వాసుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. రోజు రోజుకు గ్రామాల్లో సమస్యలు ఉధృతమైవుతున్న ప్రజల మోర ఆలకించేవారే లేరాయే. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖజానలేక గ్రామ పంచాయతీలో చిల్లి గవ్వైనా కానరాక ప్రత్యేక అధికారుల పాలనలో మరింత పారిశుద్ధ్య సమస్యలు జఠిలమయ్యాయి. కృష్ణ మండలంలోని ముడుమాల్,మురహరి దోడ్డి,కున్సి, అయినాపూర్, తంగిడిగి, కుసుమూర్తి, గుడేబల్లూర్, చేగుంట, ఆలంపల్లి, ఖాన్ దోడ్డి, హిందూపూర్, గుర్జాల్, కృష్ణ తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. అధికార యంత్రాగం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పలు మురికి కాలువల్లో చెత్త చెదారంతో నిండిపోవడం వలన మురుగు నీరు ముందుకు కదలడంలేదు.అధేవిదంగా కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రహదారులపై చేత్త చెత్త చెదారం మురుగునీరుతో దర్శనమిస్తుంది. అసలే వర్షాకాలం కావడంతో వర్షాలు కురుస్తున్న సమయంలో వర్షపు నీరు డ్రైనేజీలో ప్రవహించలేనంతగా మురుగు పేరుకుపోయి వీధుల్లో ఉన్న రహదారులపై వర్షం నీటితోపాటు మురుగు పరుగు తీస్తూ చిన్న చెరువును తలపించేలా నీరు నిలిచి దుర్గంధంతో పాటు దోమల వ్యాపిస్తున్నాయి దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉంది. ఇప్పటికే వర్షాలు ముందుగా కురవడంతో జ్వరంతో పాటు డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్ రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా ఈ సీజనల్ లో పరిసరాల పరిశుభ్రత ,వ్యాధులపైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే వారే కరువయ్యారు. గత ఎడాది ఫిబ్రవరిలో సర్పంచ్ల కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది. నేటికి 18 నెలలు కావస్తున్నా ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించక ఆయా గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ ను నియమించిన పాలన నెట్టుకొస్తుంది. ఇప్పటివరకు ఏ ఒక్క సారి కూడా ఆయా గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శించిన దాఖలాలు లేవు. ముఖ్యంగా కున్సి, తంగిడి, ముడుమాల్, మురహరి దొడ్డి, కుసుమూర్తి, ఆయినాపూర్, చేగుంట, ఆయా గ్రామాలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఈ గ్రామాలకు వరకు స్పెషల్ ఆఫీసర్ నియమించిన నేటి వరకు ఆ గ్రామాల వైపు కన్నెత్తి చూసే పాపాన పోలేదన్ని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో సమస్యలు తిష్ట వేసినా కనీసం పంచాయతీ కార్యదర్శులకన్న చెప్పుకుందాం అంటే వారు ఎప్పుడొస్తారో ఎప్పుడెళ్తారో తెల్వకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోమల బేడదతో రోగాల పాలవుతున్నాం. అసలే వానాకాలం గుంతలల్లో, వర్షం నీరు నిల్వ ఉండటంతో పాటు డ్రైనేజీలో అస్తవ్యస్తంగా తయారైంది.దాంతో మురుగు నీరు రోడ్డు పై పారుతూ దోమలు స్వైరవిహారం, దూర్వాసన వస్తుంది. దాంతో అనేక రోగాల బారిన పడుతున్నాం వేంటనే స్పందించి అధికారులు సమస్యలు పరిష్కరించాలి. – శ్రీనివాసులు ఖాన్ దోడ్డి గ్రామం.





సమస్యలు పరిష్కరిస్తాం. గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై పంచాయతీ సెక్రెటరీల తో సమావేశం నిర్వహిస్తున్నాం. డ్రై డే నిర్వాణ, బ్లీచింగ్ పౌడర్ చలడం, నీలువ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, డ్రైనేజీలో పూడిక తీయిండం, దోమల మందు పిచికారి చేయడం,రోడ్లపై మురుగు నీరు పారకుండా చర్యలు తీసుకోని సమస్యలు పరిష్కరిస్తాము. – ఇంచార్జీ ఎంపీడీవో విజయలక్ష్మి

# పొగాకు రహిత సమాజం నిర్మించాలి

**- సంస్కార్ పాఠశాల కరస్పాండంట్ సందీప్**




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పొగాకు రహిత నయా సమాజాన్ని నిర్మించాలని సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ గడ్డం సందీప్ పిలుపునిచ్చారు. శనివారం పొగాకు రహిత సమాజం కొరకు పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయనీ అన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ ఉత్తర్వులతో పట్టణంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్లకార్ట్స్ చేత పట్టుకొని కుటుంబాన్ని ఆగం చేయొద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ సమీపంలోని ఫ్లైఓవర్ క్రింద మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్తులో పొగాకు అనే మహమ్మారి జోలికి పోకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అదేవిధంగా గ్రామంలోని యువత మరియు పెద్దవారు పొగాకు వాడకూడదని పొగాకు వాడకం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శిల్ప, యాజమాన్య సభ్యులు జి.రాధిక , ఎ.తేజ శ్రీ, కె.కళ్యాణ్ ,ఉపాధ్యాయులు కిరణ్మయి, సంధ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్ ను కూల్చివేయాలి

**-పిడి ఎస్ యు నాయకులు సాయికుమార్**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్ ను కూల్చివేయాలని పిడిఎస్ యు నాయకులు సాయి అన్నారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాత బిల్డింగ్ ను పడగొట్టాలని,(పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో సెంటర్ చౌక్ లో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు నాయకులు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నది.ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఓడిపోవడం తో,నూతనంగా గత 3 సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్ లోనే కొనసాగుతా ఉన్నాయి.ఈ పాత బిల్డింగ్ ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది నిధులు కూడా మంజూరు అయిన ఇంతవరకు ఏది లేదన్నారు విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు వర్షాలు పడుతున్న కారణంగా పై పెచ్చులూడిపోవడం గోడ దిమ్మెలు పడడంతో విద్యార్థులపై పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. వెంటనే అధికారులకు స్పందించి పాత బిల్డింగ్ ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

# గట్టు తిమ్మప్ప స్వామి జాతరకి ఏర్పాట్లు ముమ్మరంగ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం గట్టుపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి జాతర ఈ నెల 29 తేదిన జరగనుండడంతో ఏర్పాట్ల నేపథ్యంలో బోరు మోటర్ మరమ్మతులు చేపట్టగా మోటర్ కేబుల్ వైర్ పనిచేయడంలేదని తెలుసుకున్న భూంపురం గ్రామానికి చెందిన పోలీస్ అధికారి తిమ్మప్ప వెంటనే వారి బంధువులు జి.నరేంద్రతో 210 మీటర్లు దాదాపు 20,000/–రు” విలువ గల బోరు మోటర్ కేబుల్ వైర్ ను దేవాలయం పూజారి రంగస్వామికి అందచేశారు. హైదరాబాద్ అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.తిమ్మప్ప విధులు నిర్వహిస్తున్నారు. కిష్టాపురం వెంకటాపురం గ్రామాల శ్రీశ్రీశ్రీ గట్టు తిమ్మప్ప స్వామిఅమ్మ వార్లలను సిఐ తిమ్మప్ప ఇంటి దేవునిగా కొలుస్తారు. భక్తులకు సౌకర్యార్థం నీటి వసతి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భక్తులు వారిని ప్రశంసించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ దే



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** అర్హులందరికీ రేషన్ కార్డులు అంది స్తున్న ఘనతను కాంగ్రెస్ సాధించిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని కాని గత పదేళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని కానీ, ప్రజాప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు చెక్ లను పంపిణీ చేశారు.

## సిపిఐ 23 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా సిపిఐ 23వ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం దేవరకద్ర పట్టణంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఆగస్టు 5,6, తేదీల్లో జడ్చర్ల లో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురవ రాజు , ఎరుకలి పోచన్న, బాలు, రాజు, వెంకటేష్, శ్రీశైలం, హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగినది.

### వచ్చేనెల 1 నుంచి హజ్రత్ రవూఫ్ బాబా ఉర్సే షరీఫ్ వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం వీరన్నపేటలోగల హజ్రత్ మహ్మద్ రవూఫ్ బాబా దర్గా 47వ ఉర్సే పరీఫ్ వేడుకలను వచ్చేనెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ గఫూర్ నియాజి అన్నారు. మస్జిదే హఫీజియ ఆవరణలో శనివారం ఉర్సే షరీష్ వేడుకల పోస్టర్లను ఆల్ ఇండియా సున్ని ఉల్ మా మషాయఖ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి మౌలానా మొహ సిన్ పాషా ఖాద్రీ ఆవిష్కరించి మాట్లాడారు. 1వ తేదీ రాత్రి 7 గంటలకు దర్గా ఉత్సవాల ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ, అనంతరం జల్సా ఫైజానే అవులియల్లా ధార్మిక సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో షా మహమ్మద్ ఇబ్రహీం ఖాద్రి, హాఫిజ్ మహమ్మద్ ఇక్రామ్ ఖాద్రీ షర్ఫి, హఫీజ్ మహ్మద్ బిలాల్ ఖాద్రీ , షోయబ్ నియాజీ, మహమ్మద్ మొహీబ్ నియాజి, మహమ్మద్ రఫియుద్దీన్, సయ్యద్ ఇర్ఫాన్ , మహమ్మద్ ఇర్ఫాన్ , మహమ్మద్ సమీర్ పాల్గొన్నారు.

## రేపు పీఎఫ్ సమస్యలపై సదస్సు

**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లాలోని పీఎఫ్ ఖాతాదారుల సమస్యల పరిష్కారానికి సోమవారం జిల్లా కేంద్రంలో 'నిధి ఆప్కే నిక్కత్ 2.0' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా పీఎఫ్ నోడల్ అధికారి శ్రీలత రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం ఎనుగొండ లోని చైతన్య సెంట్రల్ స్కూల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఇట్టి సదస్సులో ప్రభుత్వ, ప్రైవేటు, వ్యాపార సంస్థలలో పని చేస్తున్న పీఎఫ్ ఖాతాదారుల సమస్యలు, సందేహాలను తమ దృష్టికి తీసుకవచ్చి నివృత్తి చేసుకోవచ్చని, అలాగే ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీం(ఈడీఎల్ఐ) పథకం కింద కవర్ అయ్యే ఉద్యోగుల జీవిత భీమా గురించి అవగాహన కల్పిస్తామని, కనుక పీఎఫ్ ఖాతాదారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

## ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి.
## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువరన్ రెడ్డి



**కోడేరు, మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన నాగులపల్లి తండా గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎడగడుతూ ప్రతి గ్రామ కార్యకర్తరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక సైనికుడిలా కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తప్పక గులాబి జెండా ఎగురవేస్తుందని, అందుకు తోడుగా ప్రతి ఒక్కరి సహకారం కావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎత్తం సురేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజ శేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, కుమార్, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, యాపచెట్టు లాలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు వేతనాలు పెంచాలని వినతి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలమూరు విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధనేతర ఉద్యోగుల అందరికి వేతనాలు పెంచాలని గత నాలుగు సంవత్సరాల నుంచి వేతనాలు పెంచకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ సమస్యలతో సతమతమవుతూ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. వేతనాలు పెంచాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. వీసీ సానుకూలంగా స్పందించి త్వరలోనే అందరి వేతనాలు పెంచుతానని వారు అన్నారు.ఉద్యోగులు అందరు సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ జి ,ఉపాధ్యక్షులు పర్వతాలు ,ప్రధాన కార్యదర్శి బుర్రన్న ,కోశాధికారి రాజేందర్ ,సత్యం గౌడ్ ,నరసింహం ,రామకృష్ణ, యూసుఫ్ ,మధులిక ,శ్వేత ,స్రవంతి ,నరసింహ గౌడ్ ,రాము కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సిపిఐ జిల్లా 3వ మహా సభల వాల్ పోస్టర్స్ విడుదల
### సిపిఐ కార్యదర్శి నీరేపల్లి రవీందర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో ఆగస్టు ఒకటి రెండు తేదీలలో నాగర్ కర్నూల్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడవ మహాసభలు విజయవంతం చేయాలని ఆ గ్రామంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతున్నారని అన్నారు. ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శు భం ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుంది. నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సిపిఐ కామ్రేడ్స్ తరలివచ్చి ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలమురళీకృష్ణ మరియు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ ఆ గ్రామంలో సిపిఐ శాఖ కార్యదర్శి నరసింహ సూర్య వెంకటయ్య గౌడ్ సూర్య శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించని హోటల్ యజమాన్యానికి జరిమానా




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో గల అల్ఫా హోటల్ లో పరిశుభ్రత పాటించనందుకు నిర్వాహకుడు గోరేటి సూరికి జడ్చర్ల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ 5000 రూపాయలు జరిమానా విధించారు. శనివారం తనికిల్లో బాగంగా అల్ఫా హోటల్ లో తనికీలు చేయగా యజమాని సూరి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పరిశుభ్రత లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారుచేసి జనాలకు విక్రయిస్తుండడంతో తాము తనిఖీ నిర్వహించి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఆహార పదార్థాలు తయారు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న హోటల్ యజమానులు, వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను రోగాల భారిన పడకుండా నాణ్యమైన పదార్థాలను తయారు చేసి వారి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణారెడ్డి, సానిటరి జవాన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆపదలో అండగా లింగాయపల్లి గ్రామస్తులు



**గండీడ్ మేజర్ న్యూస్:** ఆపదలో అండగా నిలుస్తూ పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న లింగాయపల్లి గ్రామస్తులు అదే గ్రామానికి చెందిన భక్తిమల్ల రామయ్య మరణించడంతో గ్రామస్తులు అందరూ కలిసి వారి కుటుంబ సభ్యులకు భరోసనిస్తూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, మాజీ సర్పంచులు దోమ వెంకటయ్య, భక్తిమల్ల రాములు, గ్రామస్తులు గోపికృష్ణ,చెన్నయ్య, శ్రీనివాసులు,వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో భారీ వర్షాలకు చెరువులు వాగులు పొంగి పొర్లుతున్నాయి దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అవుసలోని పల్లి బిజ్వార్ పెద్ద జట్రం, పాతపల్లి.పులిమామిడి, గ్రామాల ప్రధాన రహదారుల గుండా ఉన్న కుంటలు కాలువలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాహనాలకు విద్యార్థులకు రైతులకు వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత రాత్రి 8:50 గంటలకు ఆవుసలోని పల్లి బిజ్వార్ మధ్యలో ఉన్న వాగు మీదుగా వెళ్లే పెద్ద జట్రం నర్వ బస్సును వాగు పారుతుండటంతో ముందుకు వెళ్లలేక బస్సులో ఉన్న విద్యార్థులు ప్రయాణికులను రోడ్డుపైన దించారని సామాజిక కార్యకర్త హెచ్ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు దీంతో ప్రయాణికులు మహిళలు విద్యార్థులు తమ తమ గ్రామాలకు నడుచుకుంటూ వెళ్లారని తెలిపారు వాగు దాటే క్రమంలో ఎవరైనా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి ఉంటే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆయా గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని నరసింహ డిమాండ్ చేశారు.

### వెంకటేశ్వర స్వామి కి 55తులాల వెండి ఆభరణాలు అందజేత.



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని గోవిందక్షేత్రం లో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారికి శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా స్వామివారికి నాగర్ కర్నూల్ కు చెందిన చిగుళ్లపల్లి కమలమ్మ పుల్లయ్య అమెరికాలో నివసిస్తున్న వీరి మనుమడు వైభవ్ దత్త పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ముడుపుగా యగ్నోపవీతం, జంధ్యం భక్తులు శనివారం గోవింద క్షేత్ర ఆలయ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి నరసింహకు అందజేషి స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్భంగా స్వామివారి కృపా కటాక్షాలు వాళ్ళ కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని చిరంజీవి వైభవ్ దత్తకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. దాదాపు 55 తులాల వెండి ఆభరణాలు 65 వేల రూపాయలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్చర్లకు చెందిన కుటుంబ సభ్యులు సుభాషిణి, ప్రసాద్ గార్లు స్వామివారి ఉత్సవ విగ్రహానికి యాగ్నోపవీతం సమర్పించారు.ఆలయా ట్రస్ట్ సభ్యులు క్రిష్ణమా చారి , నరసింహ వారిని షాలువాలతో సత్కరించారు.ఈ ప్రాంతంలోని భక్తులు ఇతోదికంగా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కావాలని వారు కోరారు. ప్రత్యేక పూజకార్యక్రమంలో మహిళాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి.
### సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామం వద్ద శనివారం తెలకపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన సొంట జంగయ్య (60) దుందుభి వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు వృద్ధుడు జంగయ్య గౌరారం నుండి పోతిరెడ్డిపల్లికి తన బిడ్డ వద్దకు వెళు ుండగా ఈ ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు, వరద తాకిడి తీవ్రంగా ఉండడంతో వాగు దాటడానికి వెళ్లి కాలు జారడంతో వాగులో కొట్టుకుపోవడం జరిగిందన్నారు, అది గమనించిన స్థానిక యువకులు వృద్ధుడిని రక్షించడానికి ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ ఉన్నట్లు స్థానికులు తెలిపారు, ఈ ఘటనపై కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం వాగు వద్దకు చేరుకొని పరిశీలించారు, బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా అక్కడ ఉన్నటువంటి ఇసుకదిబ్బలను జెసిబిల సహాయంతో పక్కకు తొలగించారు, అధిక వర్షాల కారణంగా నీటి తీవ్రత పెరుగుతుండడంతో వాగు దాటోదని తహసిల్దార్ ఇబ్రహీం ప్రజలకు సూచించారు, ఆయన వెంట ఆర్ ఐ రాహుఫ్, పంచాయతీ కార్యదర్శి భారతమ్మ, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వానాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.
### పశు వైద్య అధికారి నాగరాజు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వానాకాలంలో పశువులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య అధికారి నాగరాజు తెలిపారు. పశు వైద్య కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా పశువులకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలన్నారు, పశువుల పాకలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, ఈగలు దోమలు దరికి చేరకుండా తగు జాగ్రత్తలు పాటించలన్నారు. అదేవిధంగా ప్రమాదంగా పొంగుతున్న వాగులకు దూరంగా ఉండాలని, కరెంటు తీగలు, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల దరిదాపుల్లో పశువులు, మనుషులు గాని వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కస్తూర్బాలో (ఏఐఎంఎల్) కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**కోడేరు, మేజర్ న్యూస్:** కోడేరు మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఇంటర్ ఒకేషనల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ మిషన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన బాలికలు కస్తూర్బాలో ప్రవేశాలు పొంది నాణ్యమైన కళాశాల విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్ ప్రవేశం పొందే విద్యార్థినులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ కోర్స్ లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9494885132 నంబర్ ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

## మా బడికి బురద దారెందుకు ?..




**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ కు వెళ్లడానికి ఉన్న రోడ్డు అంతా బురద మయంగా ఉందని విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ జెండాతో రోడ్డెక్కి నిరసన తెలిపారు. పాఠశాలకు వెళ్లడానికి సీసీ రోడ్డు పూర్తిగా వెయ్యాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.మహేష్, కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు కొంచెం దూరం వరకు ఉన్న సి.సి రోడ్డు కూడా అంతా వర్షం నీళ్లు మల్లుకొని మొత్తం బురదగా అయ్యిందని అన్నారు. ఆ రోడ్డు బాగు చేస్తే కేవలం విద్యార్థులకే కాకుండా రైతు వేదిక దగ్గరికి వచ్చే అధికారులకు, రైతులకు కూడా మేలు జరుగుతుందని గుర్తు చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి విద్యార్థులు,రైతులు, నడిచే దారిని బాగు చేయాలని డిమాండ్ చేశారు.

# రైతులు ఆనందంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం.

- 2 కోట్ల 70 లక్షలతో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శంకుస్థాపన.
- మార్కెట్ యార్డ్ ను రైతులకు అనుకూలంగా అభివృద్ధి చేస్తాం.
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు ఆనందంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, రైతులతో కలిసి 2 కోట్ల 70 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కు మహార్దశ రానుందని కనివిని ఎరుగని విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు, ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి ఇప్పటివరకు నియోజవర్గంలో దాదాపు 600 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు, గత పాలకుల తప్పిదాలతో ఈ ప్రాంతంలో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలన్న, ఇంటిగ్రేటెడ్ స్కూలు రావాలన్న సెంటు భూమి కూడా లేకుండా పోయిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వం పాలకులు ఈ ప్రాంత అభివృద్ధిపై చులకనగా చూశారని గుర్తు చేశారు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ డబ్బులను అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి 6 కోట్ల రూపాయల నిధులను వనపర్తికి దారి మళ్లించాలని మండిపడ్డారు, అప్పట్లో ఆ డబ్బులు అడిగే వారు ఎవరూ లేరని ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు, గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 8 సంవత్సరాల పాటు కే ఎల్ ఐ కాలువల చుట్టూ తిరగడంతోనే రైతులకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు, గత ప్రభుత్వంలో రైతులకు అందాల్సిన ల్యాండ్ అక్వేషన్ డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అందించడం జరిగిందన్నారు, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు డబ్బులు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చిత్తశుద్ధి చాటుకుందన్నారు, బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక పనికట్టుకొని ఆరోపణలు చేస్తున్నారని పండిపడ్డారు, అధికారం ఇచ్చినప్పుడు పని చేతకాక ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు, నాకు పని చేయడమే తప్ప తప్పుడు మాటలు మాట్లాడడం రాదని తనదైన శైలిలో చురకలాంటించారు, తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు తూచా తప్పకుండా అమలు చేస్తూ దిగ్విజయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు, నిస్వార్ధంగా ప్రజల ఆశయాల కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అదేవిధంగా రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు, నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోయే అవకాశం ఉందని నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేయాలని అధికారులుకు ఆదేశించారు, సీజనల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు, ఇటీవల కాలంలో 78 మంది కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన రైతులకు 6 కోట్ల రూపాయల రైతు బీమా డబ్బులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు, రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అంతకుముందు మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ అధికారులు, కమిషన్ ఏజెంట్లు, వ్యాపారస్తులు మార్కెట్ అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు, ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు, వ్యవసాయ అధికారులు రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు, కల్వకుర్తి మార్కెట్ యార్డు డబ్బులు తిరిగి కల్వకుర్తి మార్కెట్ యార్డుకువచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ను కోరారు, ఆ డబ్బులు వస్తే కల్వకుర్తి మార్కెట్ యార్డు మరింత అభివృద్ధి చెందుతుందని మనిలా సంజీవ్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు, అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం చెప్పి రైతులకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు, 70 సంవత్సర తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ వచ్చిందని అది జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, వ్యవసాయ డివిజన్ అధికారి కిరణ్ కుమార్, పంచాయతీరాజ్ డిఇ బసవలింగం, మార్కెట్ సెక్రెటరీ శివరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రమ కాంత్ రెడ్డి, భీమ్లా నాయక్, కొండల్, కేశముల కృష్ణ, నాయకులు మోతిలాల్ నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, ఎజాస్, శ్రీనివాస్ రెడ్డి, పర్వత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, జమ్మల శ్రీకాంత్, బాలు నాయక్, రేష్మ బేగం, షాహినా, లక్ష్మి, వ్యవసాయ మండల అధికారి సురేష్, ఏఈవోలు, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## క్షయ నివారణ మనందరి బాధ్యత
### - జిల్లా టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. రాజు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** క్షయ వ్యాధిని నివారణ చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చింతలపేట కాలనీలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్స్ రే క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిబి లక్షణాలు ఉన్నవారు గళ్ళ పరీక్ష తప్పకుండా చేయించుకోవాలని,టిబి వచ్చినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని దానికి సరైన మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యం కోలుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ కిరణ్ కుమార్, సూపర్ వైజర్ శేకమ్మ ఏ ఎన్ ఎమ్ స్వర్ణలత, సుజాత, సుగుణ, డి పి సి వెంకటేష్, ఎక్స్ రే టెక్నీషియన్ ఉదయ్, ఆశా కార్యకర్తలు సుభాషిణి జయలక్ష్మి సుజాత కవిత మహేశ్వరి జ్యోతి అస్మా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112